క్లుప్తంగా

రేపు శ్రీపాదరావు వర్ధంతి సభ

మల్హర్‌: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి సభను రేపు పెద్దపల్లి జిల్లా మంథనిలో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, దుద్దిళ్ల అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరై ఘన నివాళులర్పించాలని కోరారు.

రేపు ఎమ్మెల్యే రాక

టేకుమట్ల: మండలంలోని ఆశిరెడ్డిపల్లి అమ్మ గార్డెన్‌లో రేపు(శనివారం) నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరు కానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య హాజరు కానున్నారని, కావున మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం



చిట్యాల: మండలంలోని జడలపేట గ్రామ శివారు గాంధీనగర్‌కు చెందిన బొట్ల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో చిట్యాల హైస్కూల్‌లో అతడితో 2008 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన మిత్రులు కలిసి గురువారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.38,200 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు శంకర్, రఘుపతి, ఓంకార్, కర్ణాకర్, నరేష్, చంద్రమౌళి, కిరణ్, శ్రీకాంత్, కార్తీక్, సాగర్, రాజేష్, అశోక్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం




కాటారం: కాటారం మండల కారు ఓనర్, డ్రైవర్లు సమావేశమై అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓనర్స్, డ్రైవర్స్ అధ్యక్షుడిగా మంథెన సతీష్, ఉపాధ్యక్షుడిగా కారెంగుల సతీశ్, కార్యవర్గ సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ఎస్సై అభినవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత



మహదేవపూర్‌: మండల కేంద్రానికి ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వెళ్తు ఫోన్లను పాగొట్టుకున్నారు. ఈ మేరకు వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారాణ చేపట్టి రెండు మొబైల్ ఫోన్లను రికవరి చేసి బాధితులు చీర్ల సత్యనారాయణ, తాజోద్దీన్‌కు గురువారం పోలీస్టేషన్‌లో ఎస్సై ప్రసాద్ అందించారు. ఫోన్స్ రికవరిలో కృషి చేసిన మహిళ కానిస్టేబుల్ సింధుజను ఎస్సై అభినందించారు.

కారు బోల్తా.. ఐదుగురికి గాయాలు



మహదేవపూర్‌: కారు బోల్తా పడి ఐదుగురికి గాయాలైన సంఘటన మండలంలోని కుదురుపల్లి గ్రామ సమీపంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ప్రసాద్, డాక్టర్ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి కాళేశ్వరం వెళ్తున్న కారు కుదురుపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో సర్వర్‌కుమార్‌కు చేయి విరగడంతో పాటు శ్రీనివాస్ తలకు గాయాలయ్యాయి. అలాగే మరో ముగ్గురికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎం వరంగల్ తరలించినట్లు ఎస్సై తెలిపారు.

చిట్యాల: నమాజ్ చేస్తున్న ముస్లింలు



కొత్తపల్లిగోరిలో ..



కాళేశ్వరంలో..



మహదేవపూర్‌లో..



ఘనంగా రంజాన్ వేడుకలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్ద ఈదుల్‌ఫితర్ నమాజ్ ప్రార్థనలను ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముస్లింలు నెల రోజులుగా పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస కఠిన దీక్షలు(రోజా) చేశారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు, రాత్రిపూట తరాభి నమాజ్‌లు చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా కొత్త బట్టలు ధరించి ఈద్గాలో మత పెద్ద బోధనలు పాటిస్తూ నమాజ్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆత్మీయ ఆలింగనాలు చేస్తూ ఒకరికొకరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మజీద్ కమిటీ ప్రెసిడెంట్ అమీన్, మత పెద్దలు నిసార్, షఫీక్, జానీ, సమద్, హమీద్, ఖాజాపాషా, ఖాసీం, అజీం, నబి, దీన్‌మహ్మద్, నూర్, ఖదీర్, హాజీబాబా, ముస్తాఖ్, వాజీద్, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈద్గావద్ద ఈదుల్ ఫితర్ ప్రార్థనలు ముగిసిన అనంతరం జిల్లా డీసీసీ ప్రధానకార్యదర్శి కామిడి శ్రీనివాసరెడ్డి తదితరులు ముస్లింలను కలిసి ఆత్మీయ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఘటనలు జరుగకుండా ఎస్సై భవానిసేన్ ఆధ్వర్యంలో ఏఎస్సై రాజేశం పోలీసు సిబ్బంది బందోబస్తు చేశారు.



కాళేశ్వరంలోని ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మల్హర్/మహదేవపూర్/కాటారం: ఈద్-ఉల్-ఫితర్(రంజాన్) వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

చిట్యాల: మండల కేంద్రంలోని మజీద్‌ఏకౌసర్ ఆవరణంలో ముస్లింలు గురువారం రంజాన్‌ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు మజీద్ వద్ద ఒకరికీ ఒకరూ అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ.రాజ్‌మహ్మద్, మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ అజ్మత్ మియా, హైదర్ పాషా, షఫీ, అక్బర్, షేక్ హూస్సేన్, యూసుఫ్, అంకూస్, జలీల్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లోని మసిదుల్లో రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి, ముస్లింలు ప్రవక్త ప్రవచనాలు విన్నారు. అనంతరం అలాయ్-బలాయ్ తీసుకుని కుటుంబ సభ్యులతో స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రవక్త ఎండీ రఫీ, రంజాన్, రహీమ్, రజాక్, పీరమ్మద్, అన్వర్, సాదిక్, షరీఫ్, నాసర్, ఘణీ, తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్లలో రంజాన్ వేడుకల్లో ముస్లింలు

రేగొండ: రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింలు మసిదులకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్నపెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



టేకుమట్ల పోలీస్‌స్టేషన్‌లో..



మల్హర్‌: తాడిచర్లలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



రేగొండలో..

ఏటూరునాగారానికి రాములోరి తలంబ్రాలు

ఏటూరునాగారం: భద్రాచలం రాములవారి నుంచి ఏటూరునాగారం మండల కేంద్రం, ఇతర గ్రామాల్లో ఉన్న రామాలయాలకు తలంబ్రాలను అక్కడి అలయ నిర్వాహకులు గురువారం పంపిణీ చేశారు. ఏటూరునాగారం రామాలయం కమిటీ చైర్మన్ మోడెం రమేష్, అడహక్ కమిటీ సభ్యులు బాలోజీ బ్రహ్మం, అలువాల శ్రీనివాస్, అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావు శర్మలను తలంబ్రాలు, ముత్యాలను ఏటూరునాగారం క్రాస్‌రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయానికి తరలించారు. ఇక్కడి నుంచి శ్రీరామ నవమి ఒక రోజు ముందు మేళతాళాలతో తలంబ్రాలను రామాలయానికి చేర్చనున్నట్లు ఆలయ చైర్మన్ రమేష్ తెలిపారు. అంతే కాకుండా మండలంలోని రామాలయాలకు కూడా ఈ తలంబ్రాలను పంపిస్తున్నట్లు రమేష్ వెల్లడించారు. ఈనెల 16న ఏటూరునాగారంలో జరగబోయే తలంబ్రాల ఊరేగింపు కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ తలంబ్రాలను ఈనెల 17న నిర్వహించే కల్యాణంలో ఉపయోగించడం జరుగుతుందని వెల్లడించారు.



తలంబ్రాలతో కమిటీ సభ్యులు, అర్చకుడు

బలరాం నాయక్ గెలుపునకు కృషి



మాట్లాడుతున్న సుధాకర్

గోవిందరావుపేట: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో అధ్యక్షుడు పాశం యాదగిరి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గనపాక సుధాకర్ హాజరై మాట్లాడారు. రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలంటే అందరం ఐకమత్యంగా కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాశం మాధవరెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాసర్ల రాంబాబు, బేతి దేవేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పాశం యాదయ్య, రాజబాబు,సాయి, సోమి రెడ్డి, మహేందర్, పైడి, సుధాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాషాయ జెండా ఎగురవేయాలి

హన్మకొండ/ఏటూరునాగారం: మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేలని బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారంనాయక్ అన్నారు. ములుగు, భూపాలపల్లి జిల్లాలోని బీఆర్ఎస్‌తో పాటు ఆయా పార్టీల నాయకులు పలువురు బీజేపీలో చేరారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డులోని వేధ బాంక్వెట్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో చేరగా వారికి మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మూర్తినేని ధర్మారావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ.. ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశానన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.



బీజేపీలో చేరిన నాయకులు, కార్యకర్తలు

రైతుబంధు ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, మాజీ సర్పంచ్ అకిరెడ్డి వెంకట రామ్మోహన్ రావు పరిరక్షణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎర్రోల్ల ఎల్లయ్య, బీఆర్ఎస్ ఏటూరునాగారం కన్వీనర్ పల్ల బాబు, ఎటీఎంఏ డైరెక్టర్ పాపక శ్రీనివాస్‌తో పాటు ఆయా పార్టీలకు చెందిన పల్ల వెంకటేశ్వర్లు, పూజారి సూర్య నారాయణ, మధుకర్, నాగేశ్వర్ రావు, పల్ల సృగస్, తోట దుర్గయ్యతో పాటు పలువురు బీజేపీలో చేరారన్నారు.

గుడుంబా స్వాధీనం

ఏటూరునాగారం: మండలంలోని రాంనగర్ గ్రామానికి మంగపేట మండలం కమలాపురం నుంచి 15 లీటర్లు గుడుంబా(నాటుసారాయిని) గురువారం తరలిస్తుండగా పట్టుకున్నట్లు స్థానిక ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. రాంనగర్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన అజ్మీరా భద్రు ద్విచక్రవాహనంపై రాంనగర్‌కు గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఇతడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశామన్నారు. తనిఖీల్లో సిబ్బంది నవీన్, తిరుపతి, శ్రీనివాస్, వీరన్న, నాగరాజు పాల్గొన్నారు.



గుడుంబా, బైక్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నియామకం

మహదేవపూర్‌: మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా అంబట్‌పల్లి మాజీ సర్పంచ్ విలాస్‌రావును యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి గురువారం నియమించారు. తనను నియమించినందుకు శివసేనరెడ్డికి, మంత్రి శ్రీధర్‌బాబుకు విలాస్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడు



భూపాలపల్లి అర్బన్: జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



మల్హర్‌: కొయ్యూరులో..



మొగుళ్లపల్లిలో..

భూపాలపల్లి రూరల్: మహాత్మా జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయుడని బీసీ సంఘాల నాయకులు గట్ల రాజన్న, భీమనాథుని సత్యనారాయణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా బౌద్ధ సమాఖ్య ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే ముఖ్యంగా మహిళలకు చదువు తప్పనిసరని భావించి అతడి భార్య సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి సమాజంలోని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రధాన పాత్ర పోషించారన్నారు. కళ్లెపల్లి శంకర్, సామల శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, ముద్దమల్ల భార్గవ్, కలువల రాయమల్లు, మచ్చ భద్రయ్య, నాని, జోగుల సమ్మయ్య పాల్గొన్నారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో..

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం నాయకులు శ్రావణ్, శారద, కోమల, మల్లీశ్వరీ, రజిత, రమా, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం పూలే ఆశయాలను కొనసాగించాలన్నారు. మత తారతమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడమే ఆయన లక్ష్యమని తెలిపారు. నాయకులు రాజయ్య, రమేష్, శ్రావణ్, శేఖర్, రవికుమార్, రజిత, శారద, మహేశ్వరి, కుమార్, రాజులు పాల్గొన్నారు.

మల్హర్‌: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్, జాతీయ బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ అధ్యక్షుడు విజయగిరి సమ్మయ్య అన్నారు. జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన తాడిచర్ల, కొయ్యూరులో జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ లింగమూర్తి, ఉపసర్పంచ్ మమత, అబేంద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సమ్మయ్య, ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు సవేందర్, తిరుపతి, ముత్తయ్య, చంద్రయ్య, ఓదెలు పాల్గొన్నారు.



చిట్యాలలో..



మహదేవపూర్: జ్యోతిరావు పులే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


కాటారం: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బీఎస్పీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం నిర్వహించారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, నాయకులు మౌలానా, మెట్టు పురుషోత్తం, బాపు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పుల్ల మల్లయ్య మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమకారుడు అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్, జిల్లా, మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, సంగి రవి, పుల్ల ప్రతాప్, మ్యాదరి సునీల్, మాసు రమేష్, జన్నే యుగేందర్, సదానందం, లక్ష్మన్, అనిల్ పాల్గొన్నారు.


టేకుమట్ల: కుల వివక్షతను రూపు మాపేందుకు అలుపెరుగని పోరాటం చేసిన జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని దుబ్యాలలో పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగి రవి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దూడపాక శ్రీనివాస్, ఎంపీటీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి, బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగి రవివర్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్కటి రాజయ్య, ఏవైఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మారెపెల్లి కొమురయ్య, గుర్రపు రాజేందర్, గోద భిక్షపతి, ఆరకొండ రాకేష్, లెనిన్ పాల్గొన్నారు.

మహదేవపూర్: మహాత్మా జ్యోతిరావు పులే జయంతి సందర్భంగా మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ వద్ద గల పూలే విగ్రహం వద్ద బీసీ సంఘం నాయకుడు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ అరుణ, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, మతీన్‌ఖాన్, ప్రకాశ్, శ్రీధర్, శ్రీనివాస రెడ్డి, వరప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మొగుళ్లపల్లి: మహాత్మా జ్యోతిరావుపూలే సంఘ సంస్కర్త అని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బండారి విజయ్‌కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ యువజన సంఘం, సమాచార ప్రచార సమితి, సమాచార హక్కు చట్టం ఆధ్వర్యంలో అలాగే ఎంజేపీ పాఠశాలలో వేరువేరుగా పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. యువజన సంఘం నాయకులు, ఎంజేపీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్‌లో..



టేకుమట్లలో..



కాటారంలో..

నీటి వినియోగంపై అవగాహన

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ముకునూరు పాలెం గ్రామంలో మిషన్ భగీరథ నీటి వినియోగంపై గ్రామస్తులకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఈ కిరణ్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ నీటి నినియోగించుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు తాగడంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఏఈ చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి జనార్ధన్ ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు